క్లుప్తంగా

రెయిన్ సిమెంట్ పరిశ్రమకు జాతీయ అవార్డు


అవార్డు అందుకుంటున్న పరిశ్రమ ప్రతినిధి

మేళ్లచెరువు : మండలంలోని రామాపురం పరిధిలో గల రెయిన్ సిమెంట్ పరిశ్రమకు పర్యావరణ పరిరక్షణ జాతీయ అవార్డు లభించినట్లు పరిశ్రమ అధికారులు సోమవారం తెలిపారు. పూణేలో జరిగిన సీఐఐ 12వ జాతీయ పర్యావరణ అవార్డుల ప్రదానోత్సవంలో రామాపురం యూనిట్ హెడ్ సీతారామిరెడ్డి అవార్డు అందుకున్నట్లు పేర్కొన్నారు. పరిశ్రమలో జీవామృతం, గోఆధారిత ఉత్పత్తులతో పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నందుకు ఈ అవార్డు లభించినట్లు తెలిపారు. అవార్డు రావడం పట్ల పరిశ్రమ జీఎం వెంకటేశ్వరరావు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

కవి కర్ల శ్రీనివాస్‌కు తెలుగుకీర్తి కిరీటాలు అవార్డు


కర్ల శ్రీనివాస్‌కు అవార్డు అందజేస్తున్న ఆర్ట్ ఆఫ్ లెర్నింగ్ ఇంటర్నేషనల్ సంస్థ సభ్యులు

మఠంపల్లి : మఠంపల్లికి చెందిన ప్రముఖ కవి కర్ల శ్రీనివాస్‌కు తెలుగు కీర్తి కిరీటాలు అంతర్జాతీయ పురస్కారం లభించింది. సోమవారం హైదరాబాద్‌లోని శారదా మ్యూజిక్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో ఆర్ట్స్ ఆఫ్ లెర్నింగ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో సినీ నిర్మాత కీర్తిలతాగౌడ్, సంస్థ సభ్యుల చేతుల మీదుగా అవార్డును ఆయన అందుకున్నారు. కాగా, తాను జనపద గీతాలు రచించి ఆలపించినందుకు గాను ఈ పురస్కారం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు శ్రీనివాస్‌ను అభినందించారు.

నరసింహచారికి సామాజిక స్ఫూర్తి లెజెండరీ పురస్కారం


నరసింహచారికి అవార్డు అందజేస్తున్న కళా పరిషత్ సభ్యులు

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన చేపూరి నరసింహచారి సమాజ సేవా రంగంలో కృషి చేసినందుకు విశ్వకర్మ సామాజిక స్ఫూర్తి లెజెండరీ జాతీయ పురస్కారం లభించింది. శ్రీవిరాట్ విశ్వకర్మ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హుస్నాబాద్‌లో శ్రీవిరాట్ విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి పీఠం సిద్దిపేట పీఠాధిపతులు శ్రీ వీర ధర్మజ స్వామి, గిన్నిస్ బుక్ వరల్డ్ అవార్డు గ్రహీత, బతుకమ్మ తల్లి గ్రంథకర్త డాక్టర్ వంగల శాంతి కృష్ణ ఆచార్య, విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్తు చైర్మన్ పోలోజు రాజకుమార్, పిట్టంపల్లి రామలింగచార్యులు ఆయనకు అవార్డు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి సన్మానించారు. పట్టణానికి చెందిన పలువురు ఆయనను అభినందించారు.

వైద్యం వికటించి బాలిక మృతి


సుహానా మృతదేహం

చిలుకూరు : వైద్యం వికటించి బాలిక మృతి చెందింది. ఈ ఘటన సోమవారం చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో జరిగింది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం .. మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామానికి చెందిన షేక్ జానిమియా, సఫియా దంపతులకు సుహానా (13) సాధియా ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరిలో పెద్ద కుమార్తె సుహానా నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. ఆమెకు మూడు రోజుల క్రితం జ్వరం రావడంతో పాఠశాల నుంచి బేతవోలు గ్రామంలోని తన అమ్మమ్మ మున్నిబేగం ఇంటికి వెళ్లింది. జ్వరంతో బాధపడుతున్న సుహానాను తన అమ్మమ్మ స్థానికంగా ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లగా అతను ఇంజెక్షన్ వేయడంతో కొద్ది సేపటికే స్పృహ కోల్పోయింది. దీంతో వెంటనే కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. వైద్యశాలలో చికిత్స చేస్తుండగానే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆర్ఎంపీ చేసిన వైద్యం వికటించి బాలిక మృతి చెందినట్లు కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై చిలుకూరు ఎస్ఐ సురేష్‌రెడ్డి విచారణ జరుపుతున్నారు.

నేత్రాలు దానం

చిలుకూరు : మండల పరిధిలోని రామ్‌నగర్ గ్రామానికి చెందిన గన్నా సూరయ్య ఆదివారం రాత్రి మృతి చెందారు. మృతుడి నేత్రాలను కుటుంబసభ్యులు దానం చేశారు. సోమవారం సాయిరాం ఉచిత నేత్ర దాన సేవా సమితి వారు ఖమ్మం వైద్యశాలకు చెందిన కార్నియల్స్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో సూరయ్య నేత్రాలను సేకరించి ఎల్‌వీ ప్రసాద్ ఐ వైద్యశాలకు పంపించారు. ఈ కార్యక్రమంలో సాయిరాం ఉచిత నేత్ర దాన సేవా సమితి అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి పాయిలి వెంకటేశ్వర్లు, సభ్యులు, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్య విద్య


కోదాడ : పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్


మోతె : సిరికొండలో మాజీ ఎమ్మెల్యే ఉప్పల మల్సూర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు పద్మావతి, సామేల్

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన విద్యనందించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తెలిపారు. కోదాడ బాలురు పాఠశాలలో రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన డిజిటల్ ల్యాబ్‌ను సోమవారం ఆమె కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వి.రామారావు, ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంఈఓ సలీం షరీఫ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం.మార్కండేయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి

కోదాడరూరల్ : ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక నైపుణ్య విద్యను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఆకాంక్షించారు. సోమవారం మండల పరిధిలోని గుడిబండలో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిక్ మినరల్ ఫండ్ ట్రస్ట్ (డీఎంఎఫ్‌టీ) నిధులు రూ.20లక్షలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఎం విమలకుమారి, ఇర్ల సీతరాంరెడ్డి, మందలపు శేషు, కొత్త గుర్వయ్య, తూమాటి నాగిరెడ్డి, ఇర్ల నర్సింహారెడ్డి, తూమాటి పుష్పవతి, పులి రాజారావు, కుక్కడపు నాగరాజు, హసన్‌అలీ తదితరులు ఉన్నారు.

మల్సూర్ కుటుంబానికి అండగా ఉంటాం

మోతె : ఉప్పల మల్సూర్ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని కోదాడ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు పద్మావతి, మందుల సామేల్ హామీ ఇచ్చారు. మోతె మండలంలోని సిరికొండలో వారు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఉప్పల మల్సూర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ నేపథ్యాన్ని, ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మల్సూర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ పక్షాన సూర్యాపేట నియోజకవర్గంలో మల్సూర్ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి సర్పంచ్‌గా గెలుపొందినా కనీసం ఇల్లు కూడా కట్టుకోని నిస్వార్థపరుడని కొనియాడారు. మల్సూర్ జీవితం నేటి సమాజానికి ఆదర్శమని అన్నారు. వారి కుటుంబసభ్యులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని, ప్రభుత్వ పరంగా లోన్లు ఇప్పిస్తామని తెలిపారు. మల్సూర్ విగ్రహాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, నాయకులు మైనంపాటి గుర్వారెడ్డి, పందిళ్లపల్లి పుల్లారావు, మాత్యనాయక్, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సామ చిన వెంకటరెడ్డి, రామాచారి, మామిడి వెంకటేశ్వర్లు, యలమంచి, వీరన్న, వంగవీటి రామారావు, లక్ష్మీనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అప్పారావు కుటుంబానికి పరామర్శ

హుజూర్‌నగర్ : పట్టణంలో ఇటీవల మృతి చెందిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గెల్లి అప్పారావు, గెల్లి అరుణ కుటుంబసభ్యులను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి సోమవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుమారుడు, కోడలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గెల్లి రవి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గెల్లి అర్చనను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, వీర్లపాటి భాస్కర్, కోడి ఉపేందర్, చారి పాల్గొన్నారు.

ఇందిరమ్మ నమూనా ఇల్లు ప్రారంభం

నడిగూడెం : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇల్లును సోమవారం ఎమ్మెల్యే నలమాద పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటి ఆవరణలో మొక్క నాటారు. కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ, తహసీల్దార్ బూసిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఎంపీడీఓ మల్సూర్ నాయక్, మాజీ జెడ్పీటీసీ బాణాల కవిత, గృహ నిర్మాణ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా అందించాలని రాస్తారోకో


మోతె : మామిళ్లగూడెంలో జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు

మోతె : సరిపడా యూరియా అందించాలని సోమవారం మండలంలోని మామిళ్లగూడెం గ్రామంలో సూర్యాపేట- ఖమ్మం జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. గంటల తరబడి మన గ్రోమోర్, ఆగ్రోస్ , పీఏసీఎస్ కేంద్రాల వద్ద పడిగాపులు కాసినా యూరియా అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

కందువాలు ఉంచి.. గంటలకొద్దీ నిరీక్షించి

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట సోమవారం రైతులు కందువాలను క్యూలో ఉంచి గంటల తరబడి నిరీక్షించారు. తమ వంతు రాగానే యూరియా తీసుకున్నారు. సరిపడా యూరియా అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

గంటల తరబడి పడిగాపులు

చిలుకూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యాలయం వద్ద సోమవారం యూరియా కోసం రైతులు ఎగబడ్డారు. ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్స్ జిరాక్స్‌లు, చెప్పులను క్యూలైన్‌లో పెట్టి నిరీక్షించారు. గంటల తరబడి పడిగాపులు కాస్తే రైతుకు బస్తా చొప్పున యూరియా లభించింది. ఎలాంటి తోపులాట జరగకుండా పోలీసులు పహారా కాశారు. యూరియా కష్టాలు తొలగించాలని రైతులు కోరుతున్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని గ్రోమోర్ కేంద్రం వద్ద రైతులు సోమవారం ఉదయమే యూరియా కోసం పెద్దఎత్తున గుమిగూడారు. శనివారం యూరియా ఇవ్వగా ఆ రోజు మిగిలిన వారికి యూరియా బస్తాలు ఇచ్చారు. మిగిలిన వారికి మళ్లీ యూరియా వచ్చిన తర్వాత ఇస్తామని తెలిపారు. యూరియా అందక పలువురు రైతులు నిరాశతో వెనుదిరిగారు.



నేరేడుచర్ల : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న రైతులు, నాయకులు

యూరియా కష్టాలు ఇంకెన్నాళ్లు

నేరేడుచర్ల : రైతులకు యూరియా కష్టాలు ఇంకెన్నాళ్లని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులకు సరిపడా యూరియా అందించాలని సోమవారం నేరేడుచర్ల మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సురగి సైదులుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, నాయకులు రావుల సత్యం, లక్ష్మి, ముత్యాల భాస్కర్, ఉదర శ్రీను, కోమర్రాజు వెంకట్, పరికే గోపాల్, మధార్, సంతోష్, లక్ష్మణరావు, నగేష్, వెంకటయ్య, రామయ్య, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

యూరియా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి

హుజూర్‌నగర్ : యూరియా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని ఉమేష్ చంద్ర ఫౌండేషన్ సభ్యులు కోరారు. ఈమేరకు సోమవారం హుజూర్‌నగర్ ఏడీఏ రమావత్ రవి, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఆర్డీఓ కార్యాలయ అధికారి శ్రీనివాసరావుకు వినతిపత్రాలు అందజేశారు. పీఏసీఎస్‌లకు 40 టన్నుల యూరియా ఇప్పించాలని కోరారు. ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శివలింగాన్ని తాకిన సూర్యకిరణాలు


శివలింగంపై సూర్యకిరణాలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం శివలింగాన్ని సూర్యకిరణాలు తాకాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రనామార్చన, మహాలింగార్చన, పుష్పార్చన అనంతరం గోపూజ చేశారు. కార్యక్రమంలో ఈఓ శంభిరెడ్డి, అర్చకులు విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఇంటి ఎదుట అంగన్‌వాడీల ధర్నా


ధర్నాలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు, అంగనాన్‌వాడీ టీచర్లు, ఆయాలు

హుజూర్‌నగర్ : ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్లు, శ్రామిక మహిళా కన్వీనర్ సీహెచ్.ఏకలక్ష్మి కోరారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం హుజూర్‌నగర్‌లోని మంత్రి ఉత్తమ్ ఇంటి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. వారికి బీఎల్ఓ డ్యూటీని రద్దు చేసి అదనపు పనిభారాన్ని తగ్గించాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాధాకృష్ణ, శీలం శ్రీను, వి .దులు, ముత్యాలు, యాకూబ్ అంగనాన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి


నడిగూడెం : విశ్వేశ్వరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

హుజూర్‌నగర్ : ప్రపంచం గర్వించదగ్గ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అంకతి అప్పయ్య అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఇంజనీర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ధర్మారి వెంకటేశ్వర్లు, ఎంబీ దేవదానం, నారపరాజు వెంకటేశ్వరరావు, చెన్నా సోమయ్య, ఎ.చంద్రయ్య, కె.లక్ష్మయ్య, రేపాకుల కోటయ్య, ఎల్.వెంకటేశ్వర్లు, రామానుజయ్య, కె.వెంకటేశ్వర్లు, ఎల్.సూర్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఇంజనీర్స్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలను ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్.జానిపాషా, కర్నాటి శ్రీధర్, అధ్యాపకులు నగేష్, ఈశ్వర్, ఉపేందర్, తేజశ్రీ, శైలజ, మణి, సుజాత, పాల్గొన్నారు.

రేషన్‌షాప్ మంజూరు చేయాలని వినతి

గరిడేపల్లి : మండలంలోని గారకుంటతండాకు నూతన రేషన్ దుకాణం మంజూరు చేయాలని కోరుతూ ఆ గ్రామస్తులు సోమవారం హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలో 350కు పైగా రేషన్ కార్డులు ఉన్నాయని సుమారు 2వేల మంది జనాభా ఉన్నారని, కానీ రేషన్ షాప్ లేకపోవడంతో మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న పరెడ్డిగూడెంలోని రేషన్‌షాపుకు నడిచి వెళ్లి బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాణోతు రమేష్, బాలకృష్ణ, నవీన్, రామకోటి, జలంధర్, నెహ్రూ, సుధాకర్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

హుజూర్‌నగర్ : ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు సోమవారం హుజూర్‌నగర్‌లో పట్టుకున్నారు. ఎస్ఐ మోహన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వేపలసింగారం గ్రామం నుంచి హుజూర్‌నగర్‌కు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గోవిందపురం వద్ద పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్, ఓనర్ సయ్యద్ బాబాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్

కోదాడరూరల్ : ఏపీ నుంచి తెలంగాణలోకి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను సోమవారం రూరల్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు.. ఎన్టీఆర్ జిల్లా అన్నారం గ్రామానికి చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లు తెలంగాణలోకి ప్రవేశిస్తుండగా మండలంలోని కూచిపూడి శివారులో పట్టుకున్నారు. ట్రాక్టర్లను సీజ్ చేసి డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అప్పారావు, అరుణ దంపతుల మృతి బాధాకరం

హుజూర్‌నగర్ : రైస్ మిల్లర్ గెల్లి అప్పారావు, ఆయన సతీమణి గెల్లి అరుణ మూడు రోజుల వ్యవధిలో మృతిచెందడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో మృతుల కుటుంబ సభ్యులైన మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గెల్లి అర్చన, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గెల్లి రవిని పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దొంతిరెడ్డి రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శస్త్ర చికిత్స చేయించుకున్న బీఆర్ఎస్ నాయకుడు పచ్చిపాల ఉపేందర్‌ను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండ జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి రూ.10వేల విలువ చేసే నోట్‌బుక్స్‌ను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు విమలకుమారి, అనురాధ, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థులకు అభినందన

కోదాడరూరల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని బాలాజీనగర్ ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహ సంక్షేమ అధికారిని వంగపల్లి పద్మ అన్నారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఖేల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఉత్తమ కనబరిచిన విద్యార్థులు గౌతమి, లక్ష్మీప్రసన్నను సోమవారం కళాశాలలో నిర్వహించిన ఆమె అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పెంచేవరకు పోరాటం ఆగదు


మునగాలలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న చేయూత పింఛన్‌దారులు


గరిడేపల్లి : తహసీల్దార్ కవితకు వినతిపత్రం అందజేస్తున్న వివిధ సంఘాల నాయకులు

కోదాడరూరల్ : ప్రభుత్వం చేయూత పింఛన్లు పెంచేంతవరకు తమ పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ అన్నారు. చేయూత పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వికలాంగులు, వితంతువులు, వృద్ధులతో కలిసి ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.4వేలు, పూర్తి అంగవైకల్యం ఉన్న వారికి రూ.15వేల పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, వీహెచ్‌పీఎస్ నాయకులు యలమర్తి రాము, కొండపల్లి ఆంజనేయులు, పులి నాగేశ్వరరావు, ఏపూరి సత్యరాజు, పిడమర్తి చిన్న వెంకట్రావు, దుడ్డెల గోపి, అమరబోయిన దావీదు, ఎండి.ఖాజామొయినుద్దీన్, భూపతిరెడ్డి, కొండ సూర్యం, శ్రావణ్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

నేరేడుచర్ల : పెన్షన్లు పెంచాలని నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్‌ల ఆధ్వర్యంలో సోమవారం ముట్టడి చేశారు. తహసీల్దార్ సురగి సైదులుకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్‌కుమార్, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి యడవల్లి అరుణ్‌కుమార్, యడవల్లి చంద్రయ్య, నాయకులు మిడతపల్లి శ్రీను, మచ్చ శ్రీను, పున్నయ్య, లక్ష్మణరావు, రాము, నాగేశ్వర్‌రావు, వేణు, శంకర్, గురువయ్య, తదితరులు ఉన్నారు.

పెన్షన్లు పెంచాలని ధర్నా

చిలుకూరు : చేయూత పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం చిలుకూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ధ్రువకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లెపంగు సూరిబాబు, నాయకులు మౌలానా, రామారావు, ఎల్లమ్మ, రమణ, వీరబాబు, వీరయ్య, తిరపయ్య పాల్గొన్నారు.

గరిడేపల్లిలో..

గరిడేపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, బీవీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ముట్టడి చేశారు. ఈ సందర్భంగా పెన్షన్లు పెంచాలని తహసీల్దార్ బండ కవితకు వినతిపత్రం అందజేశారు. బీవీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్‌రెడ్డి, ఎంజెఎఫ్ మండల అధ్యక్షుడు బరిగెల విజయ్‌కుమార్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు పోలేపల్లి రాంబాబు, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

అనంతగిరిలో..

అనంతగిరి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలంటూ ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో సోమవారం అనంతగిరి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. వితంతువుల, వృద్ధులు, వికలాంగుల పెన్షన్ పెంచాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొండపల్లి సూరి , ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు ఆకారపు కొండలు తదితరులు పాల్గొన్నారు.

మోతెలో..

మోతె : పెన్షన్లు పెంచాలని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వికలాంగులు ధర్నా నిర్వహించారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ఎం.వెంకన్నకు అందించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బైరపంగు విజయ్, మండల ప్రధాన కార్యదర్శి గురిజాల వెంకన్న, బొల్లికొండ వెంకన్న, బొర్ర సునీల్, గుల్ల యల్లయ్య, దైద శ్రవన్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మునగాలలో..

మునగాల : ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగుల పింఛన్లను రూ.ఆరువేలకు, చేయూత పింఛన్లను రూ.నాలుగువేలకు పెంచాలని సోమవారం వికలాంగులు, వృద్ధులు, చేయూత పింఛన్‌దారులు మునగాల తహసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్, సీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ముట్టడించారు. అనంతరం తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు, లంజపల్లి శ్రీను, కొత్తపల్లి గోపయ్య, పంది గోపమ్మ, లంజపెల్లి లింగమ్మ, రాములమ్మ, ఎల్లమ్మ, లక్ష్మి, మల్లీశ్వరి, పుల్లమ్మ, మైసమ్మ, తిరుపమ్మ పాల్గొన్నారు.

శ్రీకృష్ణాష్టమి వేడుకలు


పూజలో పాల్గొన్న ధర్మకర్తలు, ఈఓ, భక్తులు

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి ఆలయం వద్ద ఉట్లు కొట్టే కార్యక్రమం వైభవంగా జరిపారు. పూజారులు, అధికారులు, ధర్మకర్తల మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో ఉట్ల పండగ

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీస్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీస్వామి వారిని పల్లకీలో పురవీధులలో ఊరేగించారు. రాత్రి దేవాలయం ఆవరణలో ఉట్లు కొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు, అర్చకులు, అధికారి, భక్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గొప్పది


చిలుకూరు : ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న మైత్రి ఫౌండేషన్ సభ్యులు

చిలుకూరు : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రామాపురంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను సోమవారం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని, ఉపాధ్యాయులు రామ్మూర్తి, వీరబాబు, స్వాతి, శాంతి, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు భట్టు కెవల్ పంత్, కార్యదర్శి నరేష్, కోశాధికారి అంజి, ప్రచార కార్యదర్శి మీరా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ రాయభారపు వెంకటరమణ, మీసాల లింగయ్య, సోమయ్య, సభ్యులు పాల్గొన్నారు.


మేళ్లచెరువు : సత్కారం పొందిన ఉపాధ్యాయులు

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

మేళ్లచెరువు : మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సోమవారం మండల వనరుల కేంద్రంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారికి ఎంఈఓ కె.వెంకటరెడ్డి ప్రశంసాపత్రం, షీల్డ్ అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


గరిడేపల్లి : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీడీఓ సరోజ, ఎంఈఓ చత్రునాయక్

గరిడేపల్లి : మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 12 మందిని సోమవారం గరిడేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రామయ్య ఆశయాలు సాధించాలి

మునగాల : మండలంలోని రేపాల గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి కళాకారుడు, రచయిత, రేపాల గద్దర్‌గా పిలువబడే మాచర్ల రామయ్య ఆశయాలను సాధించాలని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు 'దొడ్డి కొమురయ్య'సినిమా దర్శకుడు మహాలంక సేనాపతి కోరారు. సోమవారం రామయ్య స్వగ్రామమైన రేపాలలో ఆయన ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య సినిమా సేవా సమితి బృందం, సహాయ దర్శకుడు మాచర్ల అచ్చయ్య, రామయ్య కుటుంబ సభ్యులు, సీఎం రేవంత్‌రెడ్డి గన్‌మెన్ మేరెడ్డి వెంకటరెడ్డి, కె.ఎల్ నరసింహారావు గ్రామవెలుగు నాట్యమండలి సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు పుల్లయ్యకు సన్మానం


పుల్లయ్యను సన్మానిస్తున్న సీపీఎం నాయకులు

మునగాల : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం మునగాల మండలంలోని కొక్కిరేణిలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పోటు పుల్లయ్యను సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, నాయకులు రేఖ లింగయ్య, రావులపెంట వెంకన్న, రావులపెంట బ్రహ్మం, ములకపల్లి సైదులు, ములకలపల్లి నాగరాజు, వట్టెపు చినసైదులు, మామిడి గురుమూర్తి, పేరబోయిన నాగలింగం, రావులపెంట కోటయ్య, లింగయ్య, శ్రీను, రావులపెంట సంధ్య, రాంబాయి, నాగమ్మ, రాజమ్మ, ముంత భిక్షం, గడ్డం చంద్రయ్య పాల్గొన్నారు.